विधायी II अनुभाग
राजभाषा खंड
डा. सं. ……… [Price ; Rs. 43-00 *Paise*
तारीख……… మూల్యము : రూ. 43-00 పైసలు

रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

सत्यमेव जयते

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

पाधिकार से पकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड,१३ |
|---|---|---|---|---|
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920 (Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రిందిచట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రొసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రొసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999

## (1999లో 44వ చట్టము)

ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమమునక్త్ెై జాతీయ స్థాయిలో నికాయము నొకదానిని ఏర్పాటు చేయుట కొరకును, మరియు అందుకు సంబంధించిన లేక వాటికి అనుషంగికమ్తైన విషయముల కొరకును నిబంధనలు చేయుటక్తెన చట్టము.

భారత ప్రజారాజ్యము యొక్క యాభైయవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - 1

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును, ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది జమ్ము-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారతదేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,— నిర్వచనములు.

(ఎ) "ఆటిజమ్" అనగా అసమతుల్య కౌశల్యాభివృద్ధి వలన ప్రాథమికముగా ఒక వ్యక్తి యొక్క సంభాషణ మరియు సామాజిక సామర్థ్యములు కొరవడి పునరావృత క్రియా ప్రవర్తనలు కలిగిన వ్యక్తి యొక్క స్థితి అని అర్థము;

(బి) "బోర్డు" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన ట్రస్టీల బోర్డు అని అర్థము;.

(సి) "సెరిబ్రల్ పాల్సి" అనగా గర్భావస్థలో గాని లేక నవజాత, శిశుదశలో గాని మెదడుకు గాయం తగులుట వలన అసామాన్య నియంత్రిత చలనము మరియు అంగ విన్యాసము లక్షణములుగా కలిగిన వ్యక్తి యొక్క అభివృద్ధి నిరోధక స్థితుల సముదాయము అని అర్థము;

(డి) "ఛైర్‌పర్సన్" అనగా 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క ఖండము (ఎ) క్రింద నియమించబడిన బోర్డు ఛైర్‌పర్సన్ అని అర్థము;

(ఇ) "ముఖ్య కార్యనిర్వహణాధికారి" అనగా 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ముఖ్య కార్యనిర్వహణాధికారి అని అర్థము;

(ఎఫ్) "సభ్యుడు" అనగా బోర్డు యొక్క సభ్యుడు అని అర్థము, మరియు ఇందులో ఛైర్‌పర్సన్ చేరియుండును;

(జి) "బుద్ధిమాంద్యత" అనగా మెదడు పెరుగుదల నిలిచిపోవుట వలన గాని లేక మెదడు అసంపూర్తిగా అభివృద్ధిచెందుట వలన గాని తక్కువ తెలివితేటలు కలిగి యున్న వ్యక్తి యొక్క స్థితి అని అర్థము;

(హెచ్) "బహు వికలాంగత" అనగా అంగవైకల్యములు గల వ్యక్తుల (సమాన అవకాశములు, హక్కుల పరిరక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యము) చట్టము, 1995 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (i)లో నిర్వచింపబడినట్లుగా రెండు లేక అంతకెక్కువ అంగవైకల్యములు కలిగియుండుట అని అర్థము;

(ఐ) "అధిసూచన" అనగా అధికారిక గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము;

(జె) "అంగవైకల్యము గల వ్యక్తి" అనగా ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సీ, బుద్ధిమాంద్యతకు సంబంధించిన ఏవేని స్థితులలో ఒక స్థితికి గురియైన వ్యక్తి లేక రెండు లేక అంతకెక్కువ అట్టి స్థితులకు గురియైన వ్యక్తి అని అర్థము, మరియు ఇందులో తీవ్రమైన బహువికలాంగతకు గురియైన వ్యక్తి చేరియుండును;

(కె) "నిర్ణీతపరచిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా నిర్ణీతపరచిన అని అర్థము;

(ఎల్) "వృత్తి నిపుణుడు" అనగా అంగవైకల్యము గల వ్యక్తుల సంక్షేమమును పెంపొందించుటకైన రంగములో ప్రత్యేక నైపుణ్యమును కలిగియున్నట్టి వ్యక్తి అని అర్థము;

(ఎమ్) "రిజిస్టరైన సంస్థ" అనగా 12వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరైన అంగవైకల్యములు గల వ్యక్తుల అసోసియేషను లేక అంగవైకల్యములు గల వ్యక్తుల యొక్క తల్లిదండ్రుల అసోసియేషను లేక సందర్భానుసారముగ స్వచ్ఛంద సంస్థ అని అర్థము;

(ఎన్) "వినియమములు" అనగా ఈ చట్టము క్రింద బోర్డు ద్వారా చేయ బడిన వినియమములు అని అర్థము;

(ఓ) "తీవ్రమైన అంగవైకల్యము" అనగా ఎనుబది శాతము అంగ వైకల్యము లేక ఒకటి కంటే ఎక్కువ లేక అనేక అంగవైకల్యములు అని అర్థము;

(పి) "ట్రస్టు" అనగా 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సీ, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమము కొరకు ఏర్పాటైన జాతీయ ట్రస్టు అని అర్థము.

## అధ్యాయము - 2

## ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమము కొరకు జాతీయ ట్రస్టు

3. (1) ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము, కేంద్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల కొరకు జాతీయ సంక్షేమ ట్రస్టు అని పేర్కొనబడు జాతీయ ట్రస్టు నొకదానిని ఏర్పాటు చేయవలెను. ఈ చట్టపు నిబంధనలకు లోబడి అది చర, స్థిర ఆస్తులు రెండింటిని ఆర్జించు, కలిగియుండు, వ్యయనము చేయు మరియు కాంట్రాక్టులు కుదుర్చుకొను అధికారముతో శాశ్వత ఉత్తరాధికారమును మరియు సామాన్య మొహరును గలిగి, నిగమ నికాయముగా యుండును. దాని నిగమ నామముతో దావా వేయవచ్చును. మరియు దానిపై దావా వేయబడవచ్చును. ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత మొదలగు వాటిని కలిగిన వ్యక్తుల సంక్షేమము కొరకు జాతీయ ట్రస్టు ఏర్పాటు.

(2) ట్రస్టు యొక్క సాధారణ పర్యవేక్షణ, కార్యకలాపముల మరియు వ్యవహారముల నిర్వహణ మరియు దానిని నడుపు బాధ్యత బోర్డుయందు నిహితమగును. ఈ బోర్డు ట్రస్టుచే వినియోగించదగు అన్ని అధికారములను, వినియోగించవచ్చును మరియు చేయదగు అన్ని పనులను చేయవచ్చును.

(3) ట్రస్టు యొక్క ప్రధాన కార్యాలయము న్యూఢిల్లీలో యుండును. మరియు బోర్డు కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో భారతదేశములోని ఇతర స్థలములలో కార్యాలయములను స్థాపించవచ్చును.

(4) బోర్డు ఈ క్రింది వారితో కూడియుండవలెను, వారెవరనగా,—

(ఎ) ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగతకు చెందిన రంగములలో నైపుణ్యము మరియు అనుభవము కలిగిన వ్యక్తులలో నుండి కేంద్ర ప్రభుత్వము ద్వారా నియమించబడునట్టి వ్యక్తి, ఛైర్‌పర్సన్;

(బి) రిజిస్టర్డైన సంస్థల నుండి నిర్ణీతపరచబడునట్టి ప్రక్రియ ననుసరించి నియమించబడునట్టి వ్యక్తులు తొమ్మిది మంది వీరిలో స్వచ్ఛంద సంస్థల నుండి ముగ్గురు, ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సి, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల తల్లిదండ్రుల అసోసియేషను నుండి ముగ్గురు మరియు అంగవైకల్యములు కలిగిన వ్యక్తుల అసోసియేషనుల నుండి ముగ్గురు చొప్పున సభ్యులు ఉండవలెను.... సభ్యులు:

అయితే, ఈ ఖండము క్రింది తొలి నియామకము కేంద్ర ప్రభుత్వము నామనిర్దేశము చేయుట ద్వారా జరుగవలెను;

(సి) సామాజిక న్యాయము మరియు అభ్యున్నతి, స్త్రీ మరియు శిశు అభివృద్ధి, ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమము, ఆర్థిక, కార్మిక, విద్య, పట్టణ వ్యవహారాలు మరియు ఉపాధికల్పన మరియు గ్రామీణ ఉపాధికల్పన మరియు దారిద్ర్య నిర్మూలన మంత్రిత్వ శాఖలకు లేదా విభాగములకు ప్రాతినిధ్యము వహించుటకు ప్రభుత్వము ద్వారా నామనిర్దేశము చేయబడు భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి హోదాకు తక్కువ కాని హోదాగల వ్యక్తులు ఎనిమిది మంది .... పదవీ రీత్యా సభ్యులు.

(డి) సర్వజనహిత కార్యకలాపములలో నిమగ్నమైన వర్తక, వాణిజ్య మరియు పారిశ్రామిక అసోసియేషనులకు ప్రాతినిధ్యము వహించుచున్న బోర్డు ద్వారా నామనిర్దేశము చేయబడు వ్యక్తులు ముగ్గురు ..... సభ్యులు;

(ఇ) భారత ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి హోదాగల ముఖ్య కార్య నిర్వహణాధికారి ..... పదవీరీత్యా సభ్య కార్యదర్శి;

(5) బోర్డు, ట్రస్టు లక్ష్యములను నెరవేర్చుటకు వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి ప్రయోజనముల కొరకు మరియు అట్టి రీతిలో ఏ వ్యక్తి సహాయము లేక సలహా అవసరమని భావించునో ఆ వ్యక్తితో సంబంధమును ఏర్పరచు కొనవచ్చును:

అయితే, అట్టి వ్యక్తి ఆ ప్రయోజనమునకు సంబంధించిన చర్చలలో పాల్గొనుటకు హక్కు కలిగియుండును కాని, బోర్డు సమావేశములో ఓటు వేయుటకు హక్కు కలిగియుండడు మరియు ఏదేని ఇతర ప్రయోజనము నిమిత్తము సభ్యుడుగా యుండడు:

అంతేకాక, అట్లు సంబంధం ఏర్పరచుకొను వ్యక్తుల గరిష్ఠ సంఖ్య ఎనిమిదికి మించరాదు. మరియు అట్లు సంబంధం ఏర్పరచుకొను వ్యక్తి సాధ్యమైనంత మేరకు రిజిస్టరైన సంస్థకు చెందినవాడై లేదా వృత్తి నిపుణుడై ఉండవలెను.

ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల పదవీ కాలావధి, బోర్డు సమావేశములు మొదలగునవి.

4. (1) ఛైర్‌పర్సన్ లేక సభ్యుడు అతని నియామకపు తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు లేక అతని ఉత్తరాధికారి తగిన రీతిలో నియమించబడునంతవరకు వీటిలో ఏది తరువాత జరుగునో అప్పటి వరకు పదవియందుండవలెను.

అయితే, అరువది ఐదు సంవత్సరముల వయసు దాటిన ఏ వ్యక్తియు ఛైర్‌పర్సన్ లేక సభ్యుడుగా పదవియందు కొనసాగరాదు.

(2) ఛైర్‌పర్సన్ లేక సభ్యుల సేవా షరతులు నిర్ణీతపరచబడునట్టి విధముగా ఉండవలెను.

(3) బోర్డులో ఏర్పడిన ఆకస్మిక ఖాళీని 3వ పరిచ్ఛేదపు నిబంధనల ననుసరించి భర్తీ చేయవలెను. మరియు అట్లు నియమించబడిన వ్యక్తి, అతను ఎవరి స్థానములో నియమించబడెనో, ఆ సభ్యుడు, ఖాళీ ఏర్పడకున్నచో ఎంత కాలము వరకు పదవిలో ఉండెడి వాడో అంత కాలము వరకు మాత్రమే పదవిలో ఉండవలెను.

(4) కేంద్ర ప్రభుత్వము, ఎవరేని వ్యక్తిని ఛైర్‌పర్సన్‌గా గాని లేదా సభ్యుడుగా గాని నియమించుటకు ముందు సదరు వ్యక్తి, అట్టి సభ్యునిగా తన కృత్యములను నిర్వర్తించుటలో ప్రతికూల ప్రభావము చూపుటకు అవకాశము గల ఆర్థికపరమైన లేక ఇతర విధమైన హితము అతనికి లేదని తాము సంతృప్తిచెందవలెను.

(5) బోర్డు యొక్క ఏ సభ్యుడు కాని తన పదవీ కాలావధిలో ట్రస్టు నుండి లబ్దిదారుగాయుండరాదు.

(6) బోర్డు, కనీసము మూడు మాసముల కొకసారి వినియమముల ద్వారా బోర్డుచే నిర్ధారించబడునట్టి స్థలములోను మరియు అట్టి సమయములందు సమావేశము కావలెను మరియు సమావేశములో నిర్ణీతపరచబడునట్టి కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిని పాటించవలెను.

(7) ఛైర్‌పర్సన్, ఏదేని కారణము వలన బోర్డు సమావేశమునకు హాజరు కాలేనపుడు, సమావేశమునకు హాజరైన సభ్యులలో నుండి వారిచే ఎన్నుకొనబడిన ఎవరేని సభ్యుడు సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

(8) బోర్డు సమావేశములో ఉత్పన్నమైన ప్రశ్నలన్నియు, హాజరై ఓటు చేయు సభ్యులలో మెజారిటీ సభ్యుల ఓట్ల ద్వారా నిర్ణయించబడవలెను మరియు సమానమైన ఓట్లు వచ్చిన సందర్భములో ఛైర్‌పర్సన్ లేక అతని గైర్‌హాజరులో అధ్యక్షత వహించుచున్న వ్యక్తి రెండవ లేక నిర్ణాయక ఓటును కలిగియుండును.

5. (1) ఛైర్‌పర్సన్ వ్రాతపూర్వకముగా తన చేవ్రాలుతో రాజీనామాను కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చును: ఛైర్‌పర్సన్ మరియు ఇతర సభ్యుల రాజీనామా.

అయితే, ఛైర్‌పర్సన్, కేంద్ర ప్రభుత్వము ద్వారా అతని ఉత్తరాధికారి నియమించబడునంత వరకు పదవిలో కొనసాగవలెను.

(2) సభ్యుడు, తన చేవ్రాలుతో వ్రాతపూర్వకముగా రాజీనామాను ఛైర్‌పర్సన్‌కు సమర్పించుట ద్వారా పదవికి రాజీనామా చేయవచ్చును.

6. ఏ వ్యక్తిగాని,— నిరర్హతలు.

(ఎ) మతి స్థిమితము లేనివాడైయుండినయెడల లేక కోల్పోయినయెడల, లేక అట్లని సమర్థ న్యాయస్థానముచే ప్రఖ్యానించబడినయెడల; లేక

(బి) కేంద్ర ప్రభుత్వ అభిప్రాయములో నైతికబాహ్యతతో కూడిన అపరాధమునకు దోషస్థాపితుడైయుండిన లేక అయినయెడల, లేక

(సి) దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడినయెడల లేక ఎప్పుడైనను దివాలాదారుగా న్యాయ నిర్ణయము చేయబడియుండినయెడల;

సభ్యుడుగా ఉండుటకు అర్హుడు కాడు.

సభ్యుల పదవు లకు ఖాళీ ఏర్పడుట.

7. ఒక సభ్యుడు,—

(ఎ) 6వ పరిచ్ఛేదములో పేర్కొనిన ఏవేని నిరర్హతలకు లోన్కైనదో; లేక

(బి) బోర్డు సమావేశమునకు అనుమతి లేకుండ వరుసగా మూడు సమావేశములకు గైరుహాజరయినో; లేక

(సి) 5వ పరిచ్ఛేదము క్రింద అతను రాజీనామా సమర్పించినచో;

అతని పదవికి అటుపిమ్మట ఖాళీ ఏర్పడును.

ట్రస్టు యొక్క ముఖ్య కార్య నిర్వహణాధికారి మరియు సిబ్బంది.

8. (1) కేంద్ర ప్రభుత్వము, బోర్డు ఆదేశముల కనుగుణముగా నిర్ణీతపరచ బడునట్టి లేక ఛైర్‌పర్సన్ ద్వారా ప్రత్యాయోజనము చేయబడునట్టి అధికారములను వినియోగించుటకు మరియు విధులను నిర్వర్తించుటకు ముఖ్య కార్యనిర్వహణాధికారిని నియమించవలెను.

(2) బోర్డు, కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో ట్రస్టు లక్ష్యములు నెరవేర్చుట కొరకు తాము అవసరమని భావించునట్టి ఇతర అధికారులను మరియు ఉద్యోగులను నియమించవలెను.

(3) ట్రస్టు యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఇతర అధికారులు మరియు ఉద్యోగులకు చెల్లించవలసిన జీతభత్యములు, ఇతర సేవా నిబంధనలు మరియు షరతులు, వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి రీతిలో ఉండవలెను.

బోర్డులో ఖాళీల మూలముగా చర్యలు, మొదలైనవి చెల్లనివి కాకుండుట.

9. బోర్డులో ఏదేని ఖాళీ ఉన్నదను కారణముగా లేక బోర్డు ఏర్పాటులో ఏదేని లోపము ఉన్నదను కారణముగా బోర్డు యొక్క ఏ కార్యము గాని లేక ప్రొసీడింగు గాని ప్రశ్నింపబడరాదు.

## అధ్యాయము – 3

## ట్రస్టు లక్ష్యములు

ట్రస్టు లక్ష్యములు.

10. ట్రస్టు ఈ క్రింద తెలిపిన లక్ష్యములు కలిగియుండును, అవేవనగా,—

(ఎ) అంగవైకల్యము కలిగిన వ్యక్తులు సాధ్యమైనంత మేరకు స్వతంత్రముగా జీవించుటకు మరియు వారు ఏ సమాజానికి చెందిన వారో ఆ సమాజములో వీలైనంత పూర్తిగా కలిసివుండుటకు వీలు కల్పించుట మరియు అధికారమిచ్చుట;

(బి) అంగవైకల్యములు కలిగిన వ్యక్తులు తమ స్వంత కుటుంబములలోనే కలిసి జీవించుటకై ఆధారము కల్పించుటకు మౌలిక సౌకర్యములను మెరుగుపరచుట;

(సి) అంగవైకల్యము కలిగిన వ్యక్తులు కుటుంబములలో అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వారికి అవసరమైన సేవలు సమకూర్చుటకు రిజిస్టరైన సంస్థలకు మద్దతును అందించుట.

(డి) కుటుంబ ఆధారములేని అంగవైకల్యములు గల వ్యక్తుల సమస్యల పరిష్కారమునకు కృషిచేయుట;

(ఇ) అంగవైకల్యములు గల వ్యక్తుల తల్లి/తండ్రి లేక సంరక్షకుడు మరణించిన సందర్భములో వారి సంరక్షణ మరియు భద్రత కొరకు చర్యలు తీసుకొనుట;

(ఎఫ్) భద్రత అవసరమైనట్టి, అంగవైకల్యములు గల వ్యక్తులకు సంరక్షకులకు మరియు ట్రస్టీలను నియమించుట కొరకు ప్రక్రియను రూపొందించుట;

(జి) అంగవైకల్యములు గల వ్యక్తులకు సమాన అవకాశములు, వారి హక్కుల పరిరక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యము లభించుటకు దోహదము చేయుట;

(హెచ్) పైన తెలిపిన లక్ష్యములకు అనుషంగికమైన ఏదేని ఇతర చర్యను తీసుకొనుట.

## అధ్యాయము - 4

## బోర్డు అధికారములు మరియు కర్తవ్యములు

11. (1) బోర్డు,— బోర్డు అధికారములు మరియు కర్తవ్యములు.

(ఎ) కార్పస్ నిధి కొరకు ఒక వంద కోట్ల రూపాయల ఏక కాలిక వాటా విరాళమును కేంద్ర ప్రభుత్వము నుండి స్వీకరించి దానిపై వచ్చే ఆదాయమును అంగవైకల్యములు గల వ్యక్తుల జీవన ప్రమాణమును తగు విధముగా పెంచుటకు వినియోగించవలెను;

(బి) సాధారణముగా అంగవైకల్యములు కలిగిన వ్యక్తుల లబ్ధికొరకు మరియు ప్రత్యేకముగా ట్రస్టు యొక్క లక్ష్యములను నెరవేర్చుటకు ఎవరేని వ్యక్తి నుండి వీలునామా ద్వారా చరాస్తి దానమును స్వీకరించవలెను;

అయితే, వీలునామా ద్వారా దానములో పేర్కొనిన లబ్ధిదారుని జీవన ప్రమాణము పెంచుటకు ఏదేని ఏర్పాటు చేయవలసియున్నచో, బోర్డు అట్టి ఏర్పాటు విధిగా చేయవలెను. మరియు వీలునామా ద్వార దానము ఏ ఇతర ప్రయోజనము నిమిత్తము చేయబడినదో ఆ ప్రయోజనము నిమిత్తమే దానిని వినియోగించవలెను:

అంతేకాకా, వీలునామా ద్వారా దానములో లబ్ధిదారులుగా పేర్కొనిన అంగవైకల్యములు కలిగిన వ్యక్తుల ప్రయోజనము కొరకు మాత్రమే వీలునామా ద్వారా దానములో పేర్కొనిన పూర్తి మొత్తమును వినియోగించాల్సిన బాధ్యత బోర్డుపై యుండదు:

(సి) ఏదేని ఆమోదిత కార్యక్రమమును చేపట్టుటకై రిజిస్టర్కైన సంస్థలకు ఆర్థిక సహాయమును సమకూర్చుటకు ప్రతి ఆర్థిక సంవత్సరములో అవసరమని భావించునట్టి మొత్తములను కేంద్ర ప్రభుత్వము నుండి స్వీకరించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క ప్రయోజనముల నిమిత్తము, "ఆమోదిత కార్యక్రమము" అనగా,--

(ఎ) అంగవైకల్యములు గల వ్యక్తులు సమాజములో స్వతంత్రముగా జీవనమును గడుపుట కొరకు;

(i) సమాజములో సంపాదనకు తగిన వాతావరణం కల్పించుట ద్వారా;

(ii) అంగవైకల్యములు గలిగిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు సలహాలు మరియు శిక్షణ ఇచ్చుట ద్వారా; మరియు

(iii) వయోజన శిక్షణా కేంద్రములు, వ్యక్తిగత గృహములు మరియు గృహ సముదాయములను ఏర్పాటు చేయుట ద్వారా;

ప్రోత్సహించు ఏదేని కార్యక్రమము;

(బి) అంగవైకల్యములు గల వ్యక్తుల కొరకు విశ్రాంతి, కుటుంబ ఆదరణ లేక దినసరి సంరక్షణ సేవలను ప్రోత్సహించు ఏదేని కార్యక్రమము;

(సి) అంగవైకల్యములు గల వ్యక్తులకు నివాస హాస్టళ్లకు మరియు నివాస గృహములను ఏర్పాటు చేయుట;

(డి) అంగవైకల్యములు గల వ్యక్తులు, వారి హక్కులను సాధించేందుకు స్వయం సహాయక బృందములను అభివృద్ధి చేయుట;

(ఇ) సంరక్షకత్వ ఆమోదమును మంజూరు చేయుటకు స్థానిక స్థాయి కమిటీలను ఏర్పాటు చేయుట; మరియు

(ఎఫ్) ట్రస్టు లక్ష్యములను ప్రోత్సహించునట్టి ఇతర కార్యక్రమములు;

అని అర్థము.

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (సి) ప్రయోజనముల నిమిత్తము నిధులను కేటాయించునప్పుడు అంగవైకల్యములు గల స్త్రీలకు, తీవ్రమైన అంగవైకల్యము గల వ్యక్తులకు మరియు అంగవైకల్యములు గల సీనియర్ పౌరులకు ప్రాధాన్యతను ఈయవలెను.

<u>విశదీకరణ</u>:- ఈ ఉపపరిచ్ఛేదపు ప్రయోజనము నిమిత్తము,--

(ఎ) "తీవ్రమైన అంగవైకల్యము గల వ్యక్తులు" అను పదబంధము, అంగవైకల్యములు కలిగిన వ్యక్తుల (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యము) చట్టము, 1995 యొక్క 56వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును; 1996లో 1వ చట్టము.

(బి) "సీనియర్ పౌరుడు" అనగా అరువది ఐదు సంవత్సరములు లేక అంతకంటె ఎక్కువ వయస్సు కల్గిన వ్యక్తి అని అర్థము.

## అధ్యాయము - 5

## రిజిస్ట్రేషను కొరకు ప్రక్రియ

12. (1). అంగవైకల్యములు గల వ్యక్తుల ఏదేని అసోసియేషను గాని లేక అంగవైకల్యములు గల వ్యక్తుల తల్లిదండ్రుల ఏదేని అసోసియేషను గాని లేక అంగవైకల్యములు గల వ్యక్తుల సంక్షేమము కొరకు కృషిచేయుటయే ప్రధాన లక్ష్యమైనట్టి స్వచ్ఛంద సంస్థ గాని, రిజిస్ట్రేషను కొరకు బోర్డుకు దరఖాస్తు చేసుకొనవచ్చును. రిజిస్ట్రేషను కొరకు ప్రక్రియ.

(2) బోర్డు వినియమముల ద్వారా నిబంధించునట్టి ప్రరూపము మరియు అట్టి రీతిలోను మరియు అట్టి స్థలము వద్ద రిజిస్ట్రేషను కొరకైన దరఖాస్తును చేయవలెను. మరియు వినియమముల ద్వారా నిబంధించబడునట్టి వివరములు, దస్తావేజులు మరియు ఫీజును దానికి జతచేయవలెను.

(3) రిజిస్ట్రేషను కొరకైన దరఖాస్తును అందుకొనిన మీదట, బోర్డు, దరఖాస్తు యొక్క వాస్తవికత మరియు అందులోని ఏవేని వివరముల ప్రామాణికతకు సంబంధించి తాము యుక్తమని భావించునట్టి విచారణలను జరుపవచ్చును.

(4) బోర్డు, అట్టి దరఖాస్తును అందుకొనిన పిమ్మట దరఖాస్తుదారుకు రిజిస్ట్రేషను మంజూరు చేయవలెను లేదా లిఖితపూర్వకముగా వ్రాసియుంచదగు కారణములపై అట్టి దరఖాస్తును తిరస్కరించవలెను:

అయితే, దరఖాస్తుదారుకు రిజిస్ట్రేషను తిరస్కరించబడినయెడల, సదరు దరఖాస్తుదారు, లోగడ చేసిన దరఖాస్తులో ఏవేని లోపములున్నచో వాటిని తొలగించి మరల దరఖాస్తు చేసుకొనవచ్చును.

## అధ్యాయము - 6

## స్థానిక స్థాయి కమిటీలు

13. (1) బోర్డు, ఆయా సమయములందు, తాము నిర్దిష్టపరచునట్టి స్థానిక ప్రదేశము కొరకు స్థానిక స్థాయి కమిటీని ఏర్పాటు చేయవలెను. స్థానిక స్థాయి కమిటీల ఏర్పాటు.

(2) స్థానిక స్థాయి కమిటీ, ఈ క్రింది వారితో కూడివుండవలెను, వారెవరనగా,--

(ఎ) జిల్లా మేజిస్ట్రేటు లేక జిల్లా కమీషనరు హోదా కంటే తక్కువ కాని హోదాగల కేంద్ర లేక రాష్ట్ర సివిలు సర్వీసు అధికారి ఒకరు;

(బి) రిజిస్టర్డైన సంస్థ ప్రతినిధి ఒకరు; మరియు

(సి) అంగవైకల్యములు గల వ్యక్తుల (సమానావకాశాలు, హక్కుల పరిరక్షణ, సంపూర్ణ భాగస్వామ్యము) చట్టము, 1995 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (టి)లో నిర్వచింపబడిన అంగవైకల్యము కలిగిన వ్యక్తి ఒకరు.

(3) స్థానిక స్థాయి కమిటీ, ఏర్పాటైన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి వరకు లేక బోర్డు ద్వారా అది తిరిగి ఏర్పాటు చేయబడునంత వరకు కొనసాగవలెను.

(4) స్థానిక స్థాయి కమిటీ కనీసము మూడు మాసముల కొకసారి గాని లేక అవసరమని భావించునట్టి అంతరావధులలో గాని సమావేశము కావలెను.

సంరక్షకుని నియామకము. 14. (1) అంగవైకల్యము గల వ్యక్తి యొక్క తల్లి/తండ్రి గాని లేక అతడి బంధువు గాని అతని ఇష్ట ప్రకారము, ఎవరేని వ్యక్తిని అంగవైకల్యములు గల వ్యక్తులకు సంరక్షకుడిగా వ్యవహరించుటకు నియామకము కొరకు స్థానిక స్థాయీ కమిటీకి దరఖాస్తు చేయవచ్చును.

(2) ఏదేని రిజిస్టర్డైన సంస్థ, అంగవైకల్యము గల వ్యక్తికి సంరక్షకుడిని నియమించుట కొరకు నిర్ణీతపరచిన ప్రరూపములో స్థానిక స్థాయి కమిటీకి దరఖాస్తు చేయవచ్చును.

అయితే, అంగవైకల్యము గల వ్యక్తి యొక్క సంరక్షకుడి సమ్మతి కూడా తీసుకొనిననే తప్ప, స్థానిక స్థాయి కమిటీచే అట్టి దరఖాస్తు ఏదియు స్వీకరించబడరాదు.

(3) సంరక్షకుడి నియామకము కొరకైన దరఖాస్తును స్థానిక స్థాయి కమిటీ పర్యాలోచించునప్పుడు,—

(ఎ) అంగవైకల్యము గల వ్యక్తికి సంరక్షకుడి అవసరము ఉన్నదా అను విషయమును గూర్చి; మరియు

(బి) అంగవైకల్యము గల వ్యక్తికి ఏ ప్రయోజనముల నిమిత్తము సంరక్షకుడి అవసరము యున్నదో ఆ ప్రయోజనములను గూర్చి;

పర్యాలోచించవలెను.

(4) స్థానిక స్థాయి కమిటీ, ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2)ల క్రింద స్వీకరించిన దరఖాస్తులను వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి రీతిలో ప్రాసెసు చేయవలెను మరియు వాటిని నిర్ణయించవలెను.

అయితే, సంరక్షకుడి నియామకము కొరకు సిఫార్సులను చేయునప్పుడు, స్థానిక స్థాయి కమిటీ సంరక్షకుడు నిర్వర్తించవలసిన బాధ్యతలను నిబంధించవలెను.

(5) స్థానిక స్థాయి కమిటీ తాను స్వీకరించిన దరఖాస్తుల వివరములను మరియు వాటిపై అది జారీచేసిన ఉత్తరువులను వినియమముల ద్వారా నిర్ధారించబడు నట్టి అంతరావధులలో బోర్డుకు పంపవలెను.

15. ఈ అధ్యాయము క్రింద అంగవైకల్యము గల వ్యక్తి యొక్క సంరక్షకుడిగా నియమించబడిన ప్రతియొక వ్యక్తి, కోరబడిన చోట ఎక్కడైనను అంగవైకల్యము గల వ్యక్తి యొక్క మరియు అతని ఆస్తిని సంరక్షించవలెను లేక అంగవైకల్యము గల వ్యక్తి పోషణకు బాధ్యత వహించవలెను. సంరక్షకుడి కర్తవ్యములు.

16. (1) 14వ పరిచ్ఛేదము క్రింద సంరక్షకుడిగా నియమింపబడిన ప్రతి యొక వ్యక్తి, అతడి నియామకము జరిగిన తేదీ నుండి ఆరు మాసముల కాలావధి లోపల, అంగవైకల్యము గల వ్యక్తికి చెందిన స్థిరాస్తి వివరములు సదరు అంగ వైకల్యము గల వ్యక్తి తరఫున స్వీకరించిన ఇతర ఆస్తులు మరియు చరాస్తులు వివరములను గూర్చిన జాబితాతోపాటు అట్టి అంగవైకల్యము గల వ్యక్తికి రావలసిన అన్ని క్లెయిములు మరియు అతడు చెల్లించవలసిన అన్ని ఋణములు మరియు బాధ్యతలు వివరణను జతచేసి అతడిని నియమించిన ప్రాధికారికి అందజేయవలెను. సంరక్షకుడు జాబితా మరియు వార్షిక లెక్కలను సమర్పించుట.

(2) ప్రతియొక సంరక్షకుడు, సదరు నియామకపు ప్రాధికారికి, ప్రతి ఆర్థిక సంవత్సరము ముగిసిన మూడు మాసముల కాలావధి లోపల అతడి అధీనములో యున్నట్టి సంపద మరియు ఆస్తుల లెక్కలను, అంగవైకల్యము గల వ్యక్తికి సంబంధించి స్వీకరించిన మరియు చెల్లించిన మొత్తముల వివరణను మరియు అతడి వద్ద మిగిలిన నిల్వను గూర్చిన లెక్కలను అందజేయవలెను.

17. (1) అంగవైకల్యము గల వ్యక్తి యొక్క తల్లి/తండ్రి లేక బంధువు లేక రిజిస్టరైన సంస్థ,— సంరక్షకుని తొలగింపుట.

(ఎ) అంగవైకల్యము గల వ్యక్తిని సంరక్షకుడు దూషించుచున్నాడని లేదా నిర్లక్ష్యము చేయుచున్నాడని; లేక

(బి) ఆస్తిని దుర్వినియోగము చేయుచున్నాడని లేక నిర్లక్ష్యము చేయు చున్నాడని;

కనుగొనినపుడు అట్టి సంరక్షకుడి తొలగింపు కొరకు నిర్ణీతపరచిన ప్రక్రియ ననుసరించి కమిటీకి దరఖాస్తు చేయవచ్చును.

(2) అట్టి దరఖాస్తు అందిన మీదట, కమిటీ, సదరు సంరక్షకుడిని తొలగించుట కొరకు ఆధారములు ఉన్నాయని అభిప్రాయపడినచో, లిఖితపూర్వక కారణములు పేర్కొని సదరు సంరక్షకుడిని తొలగించి అతడి స్థానములో కొత్త సంరక్షకుడిని నియమించవచ్చును లేక అట్టి సంరక్షకుడు అందుబాటులో లేనిచో అంగవైకల్యము గల వ్యక్తి సంరక్షణ మరియు భద్రత కొరకు అవసరమైనట్టి ఇతర ఏర్పాట్లను చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద తొలగించబడిన ఎవరేని వ్యక్తి అంగ వైకల్యము గల వ్యక్తి యొక్క అన్ని ఆస్తుల అధీనమును మరియు అతడిచే స్వీకరించ బడిన లేక చెల్లించబడిన అన్ని పైకముల లెక్కలను కొత్త సంరక్షకుడికి అందజేయుటకు బాధ్యుడైయుండును.

విశదీకరణ:- ఈ అధ్యాయపు ఉద్దేశ్యము నిమిత్తము "బంధువు" అను పద బంధములో అంగవైకల్యము గల వ్యక్తికి రక్తసంబంధము, వివాహము లేక దత్తత ద్వారా సంబంధము కలిగినట్టి ఎవరేని వ్యక్తి చేరియుండును.

## అధ్యాయము - 7

## జవాబుదారీతనము మరియు గమనించుట

జవాబుదారీ తనము.

18. (1) బోర్డు స్వాధీనములోని పుస్తకములు మరియు దస్తావేజులు ఏదేని రిజిస్టరైన సంస్థ తనిఖీ కొరకు అందుబాటులో ఉంచవలెను.

(2) బోర్డు ద్వారా నిర్వహించబడిన ఏదేని పుస్తకము లేక దస్తావేజు నకలు ప్రతిని తీసుకొనుటకు బోర్డుకు ఏదేని రిజిస్టరైన సంస్థ లిఖితపూర్వకమైన అభ్యర్థన చేయవచ్చును.

(3) బోర్డు, రిజిస్టరైన సంస్థకు ఏదేని పుస్తకము లేక దస్తావేజును పరిశీలించుట కొరకు అనుమతినిచ్చుటకు తాము అవసరమని భావించునట్టి వినియమములను రూపొందించవచ్చును.

గమనించుట.

19. బోర్డు, నిధులు ఇచ్చుటకు ముందుగా దాని నుండి ఆర్థిక సహాయమును కోరుచున్న రిజిస్టరైన సంస్థ ఆర్థిక స్థితిగతులను అంచనా వేయుటకైన ప్రక్రియను వినియమముల ద్వారా నిర్ధారించవలెను, మరియు ట్రస్టు నుండి ఆర్థిక సహాయమును పొందుచున్న రిజిస్టరైన సంస్థలను గమనించుటకు మరియు వాటి కార్యకలాపములను అంచనా చేయుటకు మార్గదర్శక సూత్రములను కూడా అట్టి వినియమములు నిబంధించవచ్చును.

సాధారణ వార్షిక సమావేశము.

20. (1) బోర్డు, ప్రతియొక సంవత్సరములోను, రిజిస్టరైన సంస్థలలో సాధారణ వార్షిక సమావేశమును నిర్వహించవలెను, ఒక సాధారణ వార్షిక సమావేశపు తేదీకి మరియు దాని తదుపరి సమావేశపు తేదీకి మధ్య వ్యవధి ఆరు మాసములకు మించివుండరాదు.

(2) బోర్డు, సాధారణ వార్షిక సమావేశపు నోటీసుతోపాటు లెక్కల వివరణ మరియు గడచిన సంవత్సరములో దాని కార్యకలాపముల రికార్డులను జతచేసి వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి సమయములో ప్రతియొక రిజిస్టరైన సంస్థకు పంపవలెను.

(3) అట్టి సమావేశమునకు వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి రిజిస్టరైన సంస్థలకు చెందిన వ్యక్తుల సంఖ్య కోరంగా ఉండవలెను.

## అధ్యాయము – 8

## ఆర్థిక, లెక్కలు మరియు ఆడిటు

21. కేంద్ర ప్రభుత్వము, ఈ విషయములో శాసనము ద్వారా పార్లమెంటుచే తగు వినియోజనము చేయబడిన మీదట, ట్రస్టు కార్పస్ నిధి కొరకు ఒక వంద కోట్ల రూపాయల ఏక కాలిక వాటా విరాళమును ఈయవచ్చును. మరియు దానిపై వచ్చే ఆదాయమును ఈ చట్టము క్రింద ట్రస్టు యొక్క లక్ష్యములను సాధించుటకు వినియోగించవచ్చును. కేంద్ర ప్రభుత్వము ద్వారా గ్రాంటులు.

22. (1) ఆటిజమ్, సెరిబ్రల్‌పాల్సీ, బుద్ధిమాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమము కొరకు జాతీయ ట్రస్టు నిధి అని పిలువబడు ఒక నిధిని ఏర్పాటు చేయవలెను మరియు దానికి,— నిధి.

(ఎ) కేంద్ర ప్రభుత్వము నుండి స్వీకరించబడిన పైకములన్నింటిని;

(బి) గ్రాంటులు, బహుమతులు, విరాళము, ఉపకారములు, వీలునామా ద్వారా దానములు లేక బదిలీల రూపేణా స్వీకరించబడిన పైకములన్నింటిని;

(సి) ఏదేని ఇతర రీతిలో లేక ఏదేని ఇతర వనరు నుండి ట్రస్టుచే స్వీకరించబడిన పైకములన్నింటిని;

జమచేయవలెను.

(2) నిధికి చెందిన పైకములన్నింటిని, కేంద్ర ప్రభుత్వ ఆమోదమునకు లోబడి బోర్డు నిర్ణయించునట్టి బ్యాంకులలో డిపాజిటు చేయవలెను లేక అట్టి రీతిలో పెట్టుబడి పెట్టవలెను.

(3) 10వ పరిచ్ఛేదము క్రింది లేక అందుకు సంబంధించిన ఏవేని తన కార్యకలాపముల విషయములో బోర్డు తన అధికారములను వినియోగించుటలో మరియు కర్తవ్యములను నిర్వర్తించుటలో భరించిన ఖర్చులతో సహా ట్రస్టు యొక్క పరిపాలనపరమైన మరియు ఇతర ఖర్చులను భరించుటకు నిధులను వినియోగించవలెను.

23. బోర్డు, ప్రతి ఆర్థిక సంవత్సరములో నిర్ణీతపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి సమయమున తదుపరి సంవత్సరము కొరకు ట్రస్టు యొక్క ఆదాయ, వ్యయ అంచనాలను తయారుచేసి కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను. బడ్జెటు.

24. (1) బోర్డు, కేంద్ర ప్రభుత్వముచే నిర్ణీతపరచబడునట్టి ప్రరూపములో మరియు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటరు జనరల్‌ను సంప్రదించి ఆ ప్రభుత్వముచే జారీ చేయబడునట్టి సాధారణ ఆదేశముల ననుసరించి ట్రస్టు యొక్క ఆదాయ మరియు వ్యయముల లెక్కలతో సహా సరియైన లెక్కలను మరియు ఇతర రికార్డులను నిర్వహించవలెను మరియు వార్షిక లెక్కల వివరణను తయారుచేయవలెను. లెక్కలు మరియు ఆడిటు.

(2) ట్రస్టు యొక్క లెక్కలు, భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్ ద్వారా నిర్ణీతపరచబడునట్టి అంతరావధులలో అతనిచే ఆడిటు చేయబడవలెను. మరియు అట్టి ఆడిటుకు సంబంధించి అయిన ఏదేని వ్యయము భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్‌కు బోర్డు ద్వారా చెల్లించబడవలెను.

(3) ట్రస్టు యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్ మరియు అతనిచే నియమించబడిన ఎవరేని వ్యక్తి, అట్టి ఆడిటుకు సంబంధించి భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్ సాధారణముగ ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి కలిగియున్నట్టి అధికారములు, విశేషాధికారములు మరియు ప్రాధికారమును కలిగియుండును. మరియు ప్రత్యేకించి లెక్కల పుస్తకములు, సంబంధిత రసీదులు, ఇతర దస్తావేజులు మరియు పేపర్లను దాఖలు చేయుమని డిమాండు చేయుటకు మరియు ట్రస్టు యొక్క ఏవేని కార్యాలయములను తనిఖీ చేయుటకు హక్కు కలిగియుండును.

(4) భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు జనరల్ లేదా ఈ విషయములో అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తిచే ధ్రువీకరించబడిన ట్రస్టు యొక్క లెక్కలకు వాటి ఆడిటు నివేదికను జతచేసి ప్రతి సంవత్సరము కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను. మరియు ఆ ప్రభుత్వము దానిని పార్లమెంటు యొక్క ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

వార్షిక నివేదిక.

25. బోర్డు, ప్రతి సంవత్సరము నిర్ణీతపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి సమయమున గడచిన సంవత్సరపు తన కార్యకలాపముల వాస్తవమైన మరియు పూర్తి వివరములను సమకూరుస్తూ, వార్షిక నివేదిక నొకదానిని తయారుచేసి కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను మరియు ఆ ప్రభుత్వము దానిని పార్లమెంటు యొక్క ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

ఉత్తరువులు మొదలగు వాటిని అధిప్రమాణీకరించుట.

26. ట్రస్టు పేరిట జారీచేయబడిన బోర్డు యొక్క అన్ని ఉత్తరువులు, నిర్ణయములు మరియు పత్రములు, ఛైర్‌పర్సన్ లేక ముఖ్య కార్యనిర్వహణాధికారి లేక ఈ విషయమై ఛైర్‌పర్సన్‌చే ప్రాధికారమీయబడిన ఎవరేని ఇతర అధికారి యొక్క సంతకముచే అధిప్రమాణీకరించబడవలెను.

రిటర్నులు మరియు ఇతర సమాచారము.

27. బోర్డు, కేంద్ర ప్రభుత్వమునకు ఆయా సమయములందు అవసరమగు నట్టి నివేదికలను, రిటర్నులను, మరియు ఇతర సమాచారమును అందజేయవలెను.

## అధ్యాయము - 9

## వివిధములు

ఆదేశములిచ్చుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

28. (1) ఈ చట్టపు పూర్వగామి నిబంధనల సాధారణతకు భంగము వాటిల్లకుండ, బోర్డు, ఈ చట్టము క్రింద తన అధికారములను వినియోగించుటలో లేక కర్తవ్యములను నిర్వర్తించుటలో విధాన నిర్ణయములపై కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు లిఖితపూర్వకముగ ఇచ్చునట్టి ఆదేశములకు బద్ధమై యుండును.

అయితే, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద ఏదేని ఆదేశము ఇచ్చుటకు ముందు తన అభిప్రాయములను వ్యక్తీకరించుకొనుటకు ఆచరణ సాధ్యమైనంతమేరకు బోర్డుకు అవకాశము ఈయవలెను.

(2) ఏదేని విషయము విధానపరమైనదా కాదా అను ప్రశ్న ఉత్పన్నమైనప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయము అంతిమమైనదైయుండును.

29. (1) రిజిస్టర్డైన సంస్థ యొక్క ఫిర్యాదుపై గాని లేక ఇతర విధముగా గాని, బోర్డు తనకు విధించబడిన కర్తవ్యములను నిర్వర్తించగల పరిస్థితిలో లేదనిగాని లేక కర్తవ్య నిర్వహణలో తన వైఖరిని మార్చుకోకుండ తప్పిదము చేసినదని గాని విశ్వసించుటకు కారణమున్నదని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినచో బోర్డును ఎందుకు రద్దు చేయరాదో తెలుపవలసిందని కేంద్ర ప్రభుత్వము దానికి నోటీసు జారీ చేయవచ్చును: బోర్డును రద్దు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

అయితే, బోర్డు రద్దుకు సంబంధించి సబబైన అవకాశమునిస్తూ దానికి లిఖితపూర్వకమైన నోటీసును ఇచ్చిననే తప్ప, కేంద్ర ప్రభుత్వము బోర్డును రద్దు చేయుచూ ఎట్టి ఉత్తరువును గాని చేయరాదు.

కేంద్ర ప్రభుత్వము లిఖితపూర్వకముగా కారణములను పేర్కొనిన తరువాత మరియు రాజపత్రములో అధిసూచన జారీచేయుట ద్వారా ఆరు మాసముల కాలావధికి మించకుండ బోర్డును రద్దు చేయవచ్చును:

అయితే, రద్దు కాలావధి ముగిసిన మీదట కేంద్ర ప్రభుత్వము, 3వ పరిచ్ఛేదము ననుసరించి బోర్డును తిరిగి ఏర్పాటు చేయవచ్చును;

(3) ఉపపరిచ్ఛేదము (2) క్రింద అధిసూచన ప్రచురించిన మీదట,--

(ఎ) బోర్డు సభ్యులందరు, రద్దు తేదీనాటికి వారి పదవీ కాలావధి ముగియనప్పటికిని, వారు అట్టి సభ్యులుగా తమ పదవులను వదిలివేయవలెను;

(బి) ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము యొక్క నిబంధనల క్రింద ట్రస్టుచే లేక దాని తరఫున వినియోగించదగిన అధికారములన్నియు లేక నిర్వర్తించవలసిన కర్తవ్యములన్నియు రద్దు కాలావధిలో కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి వ్యక్తి లేక వ్యక్తులచే వినియోగించబడవలెను మరియు నిర్వర్తించబడవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (2) క్రింద జారీచేయబడిన అధిసూచనలో నిర్దిష్టపరచిన రద్దు కాలావధి ముగిసిన మీదట, కేంద్ర ప్రభుత్వము,--

(ఎ) తాము అవసరమని భావించునట్టి ఇంకను కొంత కాలావధికి, అయితే మొత్తము రద్దు కాలావధి ఆరు మాసములకు మించకుండ పొడిగించవచ్చును; లేక

(బి) 3వ పరిచ్ఛేదములో నిబంధించిన రీతిలో బోర్డును తిరిగి ఏర్పాటు చేయవచ్చును.

ఆదాయముపై పన్ను మినహాయింపు. 1961 లోని 43వ చట్టము.

30. ఆదాయపు పన్ను చట్టము, 1961 లేక ఆదాయము, లాభములు లేక ప్రయోజనములపై పన్నుకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమియున్నప్పటికిని, ట్రస్టుకు, దాని ఆదాయము, లాభములు లేక అది పొందిన ప్రయోజనములకు సంబంధించి ఆదాయపు పన్ను గాని లేక ఏదేని ఇతర పన్ను గాని చెల్లించవలసిన బాధ్యతయుండదు.

సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.

31. ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన దేనివలన గాని కలిగిన లేదా కలుగగల ఏదేని నష్టము లేక చెరుపునకు గాను కేంద్ర ప్రభుత్వము లేక ట్రస్టు లేక బోర్డు యొక్క ఎవరేని సభ్యుడు లేక ట్రస్టు యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి లేక ఎవరేని అధికారి లేక ఇతర ఉద్యోగి లేక ఈ చట్టము క్రింది కర్తవ్యములను నిర్వర్తించుటకు బోర్డుచే ప్రాధికారమీయబడిన ఎవరేని ఇతర వ్యక్తిపై ఎట్టి దావా, అభియోగము లేక ఇతర శాసనపరమైన ప్రొసీడింగ్ ఉండదు.

1860 లోని 45వ చట్టము.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము "సద్భావము" అను పదబంధము భారత శిక్షా స్మృతిలో దానికి ఒసగబడిన అర్థమునే కలిగియుండును.

ట్రస్టు ఛైర్ పర్సన్, సభ్యులు మరియు ఇతర అధికారులు పబ్లికు సేవకులుగా ఉండుట. 1860 లోని 45వ చట్టము.

32. ఈ చట్టము యొక్క ఏవేని నిబంధనల ననుసరించి వ్యవహరించుచున్న లేక వ్యవహరించునట్లు ఉద్దేశించుచున్న ట్రస్టు సభ్యులందరు, ముఖ్య కార్యనిర్వహణాధికారి ఇతర అధికారులు మరియు ఉద్యోగులు భారత శిక్షా స్మృతిలోని 21వ పరిచ్ఛేదము యొక్క అర్థములో పబ్లికు సేవకులై ఉందురు.

ప్రత్యాయోజనము.

33. బోర్డు, తాము అవసరమని భావించునట్టి ఈ చట్టము క్రింది తన అధికారములను (35వ పరిచ్ఛేదము క్రింద వినియమములు చేయుటకైన అధికారముల మినహా) ఉత్తరువులో నిర్దిష్టపరచబడునట్టి షరతులు మరియు పరిమితులకు లోబడి లిఖితపూర్వకముగా సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ట్రస్టు యొక్క ఛైర్‌పర్సన్ లేక ఎవరేని సభ్యుడు లేక ఎవరేని అధికారి లేక ఎవరేని ఇతర వ్యక్తికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

నియమములు చేయుటకు అధికారము.

34. (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటకై రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు, పైన పేర్కొనబడిన అధికారముల యొక్క వ్యాపకతకు భంగము లేకుండను, అట్టి నియమములను ఈ క్రింది అన్నింటి కొరకు లేక వాటిలో వేటికొరకైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) యొక్క ఖండము (బి) క్రింద రిజిస్టరైన సంస్థలకు ప్రాతినిధ్యము వహించుచున్న వ్యక్తుల ఎన్నికకు అనుసరించవలసిన ప్రక్రియ;

(బి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఛైర్‌పర్సన్ మరియు సభ్యుల సేవా షరతులు;

(సి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6) క్రింద బోర్డు సమావేశములలో వ్యవహార నిర్వహణ ప్రక్రియకు నియమములు;

(డి) 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ముఖ్య కార్య నిర్వహణాధికారి అధికారములు మరియు కర్తవ్యములు;

(ఇ) 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఒక రిజిస్టర్డైన సంస్థ సంరక్షకత్వము కొరకు చేయు దరఖాస్తు ప్రరూపము;

(ఎఫ్) 17వ పరిచ్ఛేదము క్రింద సంరక్షకుడిని తొలగించుట కొరకైన ప్రక్రియ;

(జి) 23వ పరిచ్ఛేదము క్రింద ట్రస్టు బడ్జెటును కేంద్ర ప్రభుత్వము నకు పంపవలసిన ప్రరూపము మరియు గడువు;

(హెచ్) 24వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద వార్షిక లెక్కల వివరణను నిర్వహించవలసిన ప్రరూపము;

(ఐ) 25వ పరిచ్ఛేదము క్రింద వార్షిక నివేదికలను తయారుచేసి పంప వలసిన ప్రరూపము మరియు గడువు;

(జె) అవసరమగునట్టి లేక నిర్ణీతపరచబడునట్టి ఏదేని ఇతర విషయము.

35. (1) బోర్డు, కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టమున కనుగుణముగ వినియమములను మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము నియమములను చేయవచ్చును. వినియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పైన పేర్కొనబడిన అధికారముల యొక్క వ్యాపకతకు భంగము లేకుండను, అట్టి వినియమములను ఈ క్రింది అన్నింటి కొరకును లేక వాటిలో వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును; అవేవనగా:-

(ఎ) 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద ఒక వ్యక్తితో ఏ ప్రయోజనము కొరకు మరియు ఏ రీతిలో సహా సంబంధము ఏర్పరచుకొనవచ్చునో అట్టి రీతి మరియు ప్రయోజనము;

(బి) 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6) క్రింద బోర్డు సమావేశము కావలసిన సమయము మరియు స్థలము;

(సి) 8వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద ట్రస్టు యొక్క ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఇతర అధికారులు మరియు ఉద్యోగుల సేవా నిబంధనలు మరియు షరతులు;

(డి) 12వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తు చేయవలసిన ప్రరూపము, రీతి మరియు ఆ ఉపపరిచ్ఛేదము క్రింద అట్టి దరఖాస్తులో పొందుపరచవలసినట్టి వివరములు;

(ఇ) 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద స్థానిక స్థాయి కమిటీ ద్వారా సంరక్షకత్వము కొరకైన దరఖాస్తును స్వీకరించవలసిన, అమలు చేయుటకైన ప్రక్రియ మరియు నిర్ణయించవలసిన రీతి;

(ఎఫ్) దరఖాస్తుల వివరములు మరియు 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద స్థానిక స్థాయి కమిటీ వాటిపై జారీచేసిన ఉత్తరువులు;

(జి) 19వ పరిచ్ఛేదము క్రింద రిజిస్టరైన సంస్థల ఆర్థిక స్థితిగతులను అంచనా వేయుట కొరకు మరియు అట్టి సంస్థల కార్యకలాపములను గమనించుట కొరకు మార్గదర్శక సూత్రములను రూపొందించుటకైన ప్రక్రియ;

(హెచ్) 20వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) మరియు (3)ల క్రింద సాధారణ వార్షిక సమావేశము కొరకు నోటీసును పంపుటకు విధించిన గడువు మరియు కోరమ్; మరియు

(ఐ) వినియమముల ద్వారా నిబంధించవలసినట్టి లేక నిబంధించబడదగు నట్టి ఏదేని ఇతర విషయము.

**నియమములు మరియు వినియమములను పార్లమెంటు సమక్షమున ఉంచుట.**

36. ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమమును మరియు వినియమమును అది చేయబడిన పిమ్మట వీలయినంత త్వరితముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములో గాని, రెండు లేక అంతకు ఎక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో లేక వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము లేక వినియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమము లేక వినియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా, ప్రభావరహితమైయుండును; అయినప్పటికిని, ఆ నియమము లేక వినియమమునందలి ఏదేని అట్టి మార్పు గాని, ఆ నియమము లేక వినియమము యొక్క రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము లేక వినియమము క్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.